


**పేదల పక్షాన నిలబడి పోరాడే పార్టీ సిపిఐ : ఎమ్మెల్సీ సత్యం**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శనివారం | 21 జూన్ , 2025 | పేజీలు : 06

# నిధుల లేమితో ఆగిన రోడ్డు పనులు

## అసంపూర్తి పనులతో ఇబ్బందులు : ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రం నుండి నేరడ, బ్రాహ్మణవెల్లంల మీదుగా నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామం వరకు కేంద్ర రహదారి మౌలిక సదుపాయాల నిధులు (సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) క్రింద రూ. 25 కోట్లతో నిర్మించతలపెట్టిన రహదారి నిర్మాణ పనులు ప్రారంభ దశలో ఆగిపోవడంతో ప్రయాణీకులు, ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. నిధులు విడుదల కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేయడంతో మొత్తం 23 కిలోమీటర్ల మేర రోడ్డు అస్తవ్యస్థంగా మారింది. కంచనపల్లి నుండి నార్కట్‌పల్లి మండలంలోని కొత్తగూడెం వరకు 12.5 కి.మీ., కొత్తగూడెం నుండి చిట్యాల మున్సిపాలిటి కేంద్రం వరకు మరో 10.5 కి.మీ. బి.టి. రోడ్డుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ. 25 కోట్ల అంచనా నిధులతో టెండర్లను పిలవడం జరిగింది. ఈ పనులను బిపిసిఎస్, జిఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్ సంస్థలు టెండర్లను దక్కించుకొన్నాయి.

**మంత్రి కోమటిరెడ్డిచే శంఖుస్థాపన:** రాష్ట్ర రోడ్డు, రవాణా సంస్థ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చిట్యాల నుండి కంచనపల్లి వరకు తన స్వంత గ్రామం బ్రాహ్మణవెల్లంల, కొత్తగూడెం మీదుగా రోడ్డు పనులను మంజూరు చేసి గత సంవత్సరం రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. దీంతో రోడ్డు పనులు త్వరితంగా పూర్తి అవుతాయని ప్రయాణీకులు, ఆయా గ్రామాల ప్రజలు ఆశించారు. ఈ పనులు 18 నెలలలో పూర్తి కావల్సి ఉన్నప్పటికి సంవత్సర కాలం పూర్తి అయినా పనులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది. రోడ్డు నిర్మాణం జరిగితే ప్రయాణీకులకు ఈ మార్గం గుండా చండూరు, దేవరకొండ ప్రాంతాలకు దూర భారం తగ్గుతుంది. చాలా కాలంగా ఈ రోడ్డు నిర్మాణం కోసం ప్రజలు ఎదురుచూస్తూ వస్తున్నారు. పనులు ప్రారంభించబడి, ఆగిపోవడంతో వారు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.



**అసంపూర్తిగా సిసి రోడ్డు పనులు:** చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో నిర్మించాల్సిన సిసి రోడ్డు పనులు సగం మేరకు పూర్తి చేశారు. సిసి రోడ్డు నిర్మాణం చేసి సుమారు 6 నెలలు పూర్తి అయ్యింది. రోడ్డుకు ఇరువైపుల అంచుల వెంట మట్టి నింపకపోవడంతో వాహనదారులు, ప్రజలు ప్రమాదాల భారిన పడుతున్నారు. సిసి రోడ్డు నుండి కిందికి దిగడానికి అవకాశాలు లేకుండా ఉంది. ఎవరి ఇంటి ముందు వారు మట్టిని నింపుకుని తాత్కాలిక దారులను ఏర్పాటు చేసుకున్నారు. ద్విచక్ర వాహానదారులు తరుచుగా ప్రమాదాలకు గురౌతున్నారు.

**ఒక్క రూపాయి విడుదల కాలేదు:** టెండర్లు పూర్తి కాగానే అనుకున్న సమయానికి రోడ్డు పనులు ప్రారంభించాం, బిటి రోడ్డు కోసం ముందస్తుగా కావల్సిన రోడ్డు వెడల్పు చేసి రెండు వైపుల కావల్సిన మట్టి, కాంక్రీట్ నిర్మాణాలను పూర్తి చేశాం, నేరడ, కొత్తగూడెం గ్రామాలలో సిసి రోడ్డులను నిర్మించాము. కాని అనుకున్న విధంగా నిధులు విడుదల కాకపోవడంతో మాపై ఆర్థిక భారం పడి పనులను నిలిపివేయడం జరిగిందని కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధి ఒకరు తెలిపారు. బిటి పనులు తప్ప మిగతా అన్ని పనులు పూర్తి అయ్యాయని, నిధులు విడుదల కాగానే వెంటనే రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని ఆయన అన్నారు.

**రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి :** అసౌకర్యంగా ఉన్న రోడ్డు పనులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చొరవ తీసుకుని వెంటనే పూర్తి అయ్యేలా చూడాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు. బిటి రోడ్డు పూర్తి అయితే ప్రయాణ వసతి పెరుగడమే కాకుండా ఆర్థిక భారం తగ్గుతుందని, సమయం కూడా ఆదా అవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. అలాగే సిసి రోడ్డు అంచుల వెంట సత్వరమే మట్టి నింపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యం




# పేదలకు నాణ్యమైన వైద్య సేవలందించాలి





## విద్యార్థులు యోగాను దినచర్యగా పాటించాలి

**ప్రజాప్రక్షం/కోదాడ:** విద్యార్థులు యోగాను దినచర్యగా పాటించాలని, యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని ఎస్ఆర్ఎం పాఠశాల చైర్మన్ కేశినేని శ్రీదేవి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గుడిబండ రోడ్డులో గల ఎస్ఆర్ఎం సంకల్ప్ పాఠశాలలో యోగి దినోత్సవ వేడుకలను నిర్వహించి మాట్లాడారు. ఒత్తిడిని అధిగమించడానికి ఆరోగ్యం కోసం యోగాను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. శారీరక, మానసిక వికాసానికి యోగా అత్యుత్తమమైనదన్నారు. అనంతరం విద్యార్థులచే వివిధ రకాల యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బడేబాబు మృతి బాధాకరం



**ప్రజాపక్షం/కోదాడ:** ఆపదలో ఉన్న పండ్ల వ్యాపారస్తుల సంఘ సభ్యులను ఆదుకోవడానికి సంఘం అండగా ఉంటుందని ఆ సంఘం అధ్యక్షులు ఎస్కె షమ్మి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పండ్ల వ్యాపారస్తుడు షేక్ బడేబాబు అనారోగ్యంతో వారి నివాసంలో మృతి చెందాడు. వారి నివాసానికి మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ షేక్ బషీర్‌తో కలిసి వెళ్లి మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరమార్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, సుభాని, బాబాసున్ని, శేషు, నర్సింహరావు, కరుణ, తాజ్‌బాబా పాల్గొన్నారు.

## బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రానికి చెందిన వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వంగవీటి వెంకటగురుమూర్తి పుట్టినరోజు, బ్రహ్మదేవర అఖిల్ నందిని పెళ్లిరోజు సందర్భంగా మునగాల వాసవిక్లబ్ సభ్యులు శుక్రవారం 25కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు ఆశ్రమ నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అర్వపల్లి ప్రవీణ్, కందిబండ సంతోష్, బ్రహ్మదేవర అఖిల్, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి పాల్గొన్నారు.



## దళితులకు చెందిన స్మశాన వాటిక దళితులకే కేటాయించాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఏండ్ల తరబడి దళితులు దహన సంస్కారాలు నిర్వహిస్తున్న తమకు అన్యాయం జరుగుతుందని ముల్కలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో స్థానిక ఎమ్మార్వో దేశ్య కు గ్రామానికి చెందిన దళితులు మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముల్కలపల్లి గ్రామంలోని 33/8 సర్వే నెంబర్‌లో ఉన్నటువంటి స్మశాన వాటిక స్థలాన్ని ఆనాటి ప్రజాప్రతినిధులు, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, పక్క గ్రామమైన జేతిరాం తండా గ్రామానికి అట్టి స్థలాన్ని అన్యాయంగా రాసిచ్చాడని, అందులోనే వైకుంఠ ధామం నిర్మించుకొని జేతురాం తండా గ్రామస్థులు దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. దయచేసి మాదిగ కులానికి చెందిన బొందల గడ్డను అన్యాయంగా రాసిచ్చారని, వెంటనే అట్టి సమస్యపై విచారణ జరిపి బాద్యులపై కఠిన చర్యలు తీసుకొని తమ దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత కుల పెద్దలు ఎస్ పెంటయ్య, రామచంద్రయ్య, అంజమ్మ, యాదమ్మ, సిలువేరు దుర్గయ్య, ఇస్తారి, కిష్టయ్య, విజయ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల స్థలాన్ని వేరే సంస్థలకు కేటాయించే నిర్ణయాని విరమించుకోవాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్థలాన్ని వేరే సంస్థలకు కేటాయించే నిర్ణయాని విరమించుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, భువనగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ అన్నారు. భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల మైదానంలో స్థలాన్ని వేరే సంస్థలకు కేటాయించారు అని తెలిసి దాన్ని విరమించుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెడ్ క్రాస్ సొసైటీ కి స్థలం కేటాయించారని మాకు తెలిసింది దయచేసి ఆ మైదానాన్ని క్రీడా ప్రాంగణంగాను, విద్యా ప్రాంగణంగాను ఉంచవలసిందిగా విజ్ఞప్తి చేశారు. భువనగిరి నగరంలో ఏకైక మైదానం మాకు అదొక్కటే దయచేసి రెడ్ క్రాస్ సొసైటీ వారికి భువనగిరి నగరంలో వేరే స్థలం కేటాయించాలని అన్నారు. దయచేసి మా మైదానాన్ని రక్షించవలసిందిగా కలెక్టర్ని కోరుతున్నామన్నారు. గత కొంతకాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పైబడి ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాదరాజు ఉమాశంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, రత్నపురం శ్రీశైలం, ఎదుగని సంతోష్, గుళ్లన తిరుమలేష్, ఉషాకిరణ్, పెంటబోయిన నాగరాజు, నాగు వినోద్, తుమ్మల నగేష్, పృధ్వి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సాధికారతపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు బాపూలే పాఠశాలలోని విద్యార్థులకు కిషోర బాలికల సాధికారత అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సమావేశంలో మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాలలో బాలురతో పాటు పోటీ పడాలని సూచించారు. నేటి ప్రపంచంలో అన్ని రంగాలలో మహిళలు పురుషులతో పాటు సమానంగా రానిస్తున్నారని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లినట్లయితే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి గురుకుల ప్రిన్సిపల్ పున్న మల్లీశ్వరి, ఉపాధ్యాయులు అనురాధ, పద్మప్రియ, శోభరాణి, సువర్ణ, అనూష, బిడబ్ల్యూవో జ్యోతి, పిఈటి సంధ్యభవాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్‌టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణి చేసి మాట్లాడారు. భువనేశ్వరి ఎన్‌టీఆర్ ఆశయ సాధనలో, చంద్రబాబు రూపకల్పనలో ఎన్‌టీఆర్ మోడల్ స్కూల్స్‌లో పేద విద్యార్థులకు విద్యను, విపత్తు సమయంలో ఎన్‌టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్యం, బ్లడ్ బ్యాంక్ ద్వారా అవసరమైన వారికి రక్తదానం చేస్తూ నిరంతరం పాటుపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్న, చవల వెంకటేశ్వర్లు, ఏచూరి అనంతరాములు, నూకపంగు కాశయ్య, రూపావత్ రమేష్‌నాయక్, గర్దాస్ ప్రభాకర్, కాంతాచారి, సజ్జల వెంకట్‌రెడ్డి, గంధం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతీ పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

**ప్రజాపక్షం/చండూరు:** ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి వారిని ఆదుకోవడమే కాంగ్రేస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రేస్ చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేశ్ యదవ్ , కాంగ్రేస్ పార్టీ నాయకులు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు , మంచుకొండ సంజయ్ , నల్లగంటి మల్లేశం , గండూరి జనార్ధన్ , కారింగు రాంమూర్తి , సంకోజు బ్రహ్మం , కల్లెట్ల మారయ్య పాల్గొన్నారు.

## నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ



**ప్రజాపక్షం/చండూరు:** మండల పరిధిలోని ఎంపిపిఎస్ శిర్దపల్లి ప్రభుత్వ పాఠాశాలలో చదివే విద్యార్థులకు దివంగత ఉపాధ్యాయులు దామెర అజయ్ , దామర లచ్చయ్య , రాములమ్మ జ్ఞాపకార్థం ఒక సంవత్సరానికి సరిపడ నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ , రబ్బర్ ,పలకలును శ్రీమతి దామెర లక్ష్మి వీరయ్య విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఊట్కూరి సుధాకర్‌రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ రాంబాబు , ఉపాధ్యాయులు సైదులు, పంచాయతీ కార్యదర్శి వేణు పాల్గొన్నారు.

## జప్తివీరప్పగూడెం హెడ్‌మాస్టర్‌గా కోటయ్య



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని జప్తివీరప్పగూడెం ప్రధానోపాధ్యాయులుగా గుడిపాటి కోటయ్యను నియమిస్తూ డీఈవో బొల్లారం భిక్షపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు కోటయ్య శుక్రవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధి కోసం, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం తోటి ఉపాధ్యాయులతో కలిసి కృషి చేస్తానని అన్నారు. ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన గుడిపాటి కోటయ్యను ఉపాధ్యాయులు యడవెల్లి దామోదర్‌రెడ్డి, పోరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జలరాం, చంద్రకళ, సీతారాములు, రవికుమార్, రేణుక పాల్గొన్నారు.

## సర్కార్ బడిలో పిల్లలను చేరిపించిన ఉపాధ్యాయుడు నరేష్



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని ఎంపిపిఎస్ ఆజీంపేట ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్‌జిటి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నరేష్ వారి ఇద్దరూ పిల్లలను రిషిక 3వ తరగతి, రిషి దేవ్ 2వ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు.



## అనాథశవానికి అంత్యక్రియలు

ప్రజాపక్షం/మునగాల: మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులోని ఇందిర ఆనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం ఓ అనాథ వృద్ధుడు అనారోగ్యానికి గురై మృతి చెందాడు. మేళ్లచెరువు మండల కేంద్రంలోని శివాలయం వద్ద గత కొన్ని నెలల క్రితం ఆకలితో బాధపడుతున్న వృద్ధుడిని చూసి చలించిపోయిన మేళ్ల చెరువు ఎస్ఐ పచ్చిపాల రమేష్ మేళ్లచెరువు గ్రామానికి చెందిన ఎ.పానియాల్, చందర్‌రావు ల సహకారంతో ముకుందాపురం శివారులో గల ఇందిర ఆనాథాశ్రమంలో చేర్పించినట్లు నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ తెలిపారు. ఆనాథ వృద్ధులు గత వారం రోజులుగా తీవ్ర అస్వస్తతకు గురైన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. నా అనే వారు లేకపోవడంతో తానే అంత్యక్రియలు నిర్వహించినట్లు నాగిరెడ్డి విజయమ్మ తెలిపారు.

## బిజెపి పట్టణ అధ్యక్షుడిగా సాయిగౌడ్

ప్రజాపక్షం/డిండి: భారతీయ జనతా పార్టీ డిండి పట్టణ అధ్యక్షునిగా బాదమోని సాయిగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు డిండి మండల బిజెపి అధ్యక్షుడు సింకార్ సైదా జీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిండి గ్రామంలో మౌలిక సదుపాయాల విషయమై కరెంట్ సమస్యపై బిజెపి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసువెళ్ళి తెలియపరచాలని పేర్కొన్నారు.

## కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమం

ప్రజాపక్షం/దేవరకొండ; జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం మండల పరిధిలోని ముదిగొండ షెడ్యూల్ ట్రైబ్ అడ్వాన్స్‌డ్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ గర్ల్స్ నందు కిషోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏసిడిపివో అనురాధ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల పుట్టబోయే పిల్లలకు జరిగే పరిణామాలు, సేఫ్ టచ్, ఆన్ సేఫ్ టచ్, న్యూట్రిషన్‌లోపం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, పిల్లలు ఫోన్ ఉపయోగించడం వల్ల వచ్చే సమస్యలు, ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు హెల్ప్ లైన్ ఉపయోగించుకునే విధానం మరియు హెల్ప్ లైన్ నెంబర్స్ గురించి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత మొదలగు విషయాల గురించి వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో సంబంధిత సూపర్‌వైజర్ చిట్టెమ్మ, ఐసిపిఎస్ అంజలి, పల్లె డాక్టర్ సోనీ, ఏఎన్ఎం పార్వతి, టీచర్స్, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# యాదవ సంఘ భవనంలో ఘన సన్మానం

ప్రజాపక్షం/చౌటుప్పల్ : అఖిల భారత యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులుగా చౌటుప్పల్‌కు చెందిన చిలకల శ్రీనివాస్ యాదవ్, భువనగిరి జిల్లా యాదవ మహా సభ జిల్లా డైరెక్టర్‌గా ఎన్నికైన నల్ల గణేష్ యాదవ్‌లను శుక్రవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని యాదవ సంఘం మండల కమిటీ అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ నేతృత్వంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం గౌరవ సలహాదారులు నల్ల పర్వతాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్, ఉపాధ్యక్షులు ఎర్రసాని సతీష్, మల్లిఖార్జున దేవస్థానం అధ్యక్షులు ఆవుల ఏసు, ప్రధానకార్యదర్శి మార్గం నర్సింహా, ఉపాధ్యక్షుడు గుణమోని లింగస్వామి యాదవ్, నాయకులు ఎర్రగొని మల్లేష్ యాదవ్, గజ్జి పొందు యాదవ్, మెండే మల్లేష్ యాదవ్, ఎర్రసాని శేఖర్ యాదవ్, మార్గం వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్బన్ కాలనీలో బిజెపి రచ్చబండ కార్యక్రమం



ప్రజాపక్షం/భువనగిరి : 11 ఏళ్ల మోడీ ప్రభుత్వ పాలన, పనితీరుపై భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరామ్ ఆధ్వర్యంలో అర్బన్ కాలనీ వద్ద రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా కన్వీనర్ దుర్గాపతి లక్ష్మీ నారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పాలన భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఏ ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఆయా రాష్ట్రాల్లో సీఎంలు పాలన కొనసాగిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పాదరాజు ఉమా శంకర్ రావు, కౌన్సిల్ సభ్యులు కోళ్ల భిక్షపతి, కౌన్సిలర్లు బోర్ర రాకేష్, జనగాం కవిత నరసింహచారి, మేడి కోటేష్, నాగెల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉదుత భాస్కర్, రత్నపురం శ్రీశైలం, ఆకుతోట రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు సతీష్ పాల్గొన్నారు.

## పుస్తకాలు పంపిణీ

ప్రజాపక్షం/ హాలియా: హాలియా కు చెందిన కళ్యాణి బుక్ స్టాల్ యజమాని రాపోలు రమేష్ ఇబ్రహీంపేటలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాపోలు రమేష్ పాఠశాలలోని విద్యార్థుల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలని అందుకు కావలసిన సహాయ సహకారాలు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. విద్యార్థులకు ప్రతి సంవత్సరం పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు

ప్రజాపక్షం/దేవరకొండ; బుక్ స్టాల్స్ నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, టై బెల్టులు అమ్ముతూ పేద విద్యార్థులను దోచుకుంటున్నారని ఆరోపించారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు లక్ష్మణ్, మధు, జమీర్‌బాబా, అభి, అంజి, వెంకటేష్, మహేష్, రవి పాల్గొన్నారు.



## ఘనంగా జానారెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/ తిరుమలగిరి సాగర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆంగోతు బాలు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ ఆంగోతు భగవాన్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ పాండు నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు బిస్కెట్లు అరటి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పాలనలో వారు చేసిన అభివృద్ధి పేద ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంగోత్ మహేష్ నాయక్, భాషా నాయక్, హనుమ నాయక్, లక్ష్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## ఎస్‌బిఐలో యూనియన్ డే వేడుకలు

ప్రజాపక్షం/దేవరకొండ; స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరకొండ శాఖ నందు శుక్రవారం యూనియన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌విటి, సిఎం ఫణీందర్ కామ్రేడ్స్‌తో కలిసి యూనియన్ ఫ్లాగ్ ఆవిష్కరించి, వై తారక్‌నాథ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించి, 80 మంది స్కూల్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాండు, వెంకటరామ్, చరణ్, శ్రీనివాస్, గోపాల కృష్ణ, శాంతా, సాయికిషోర్, శ్రీనయ్య, వెంకన్న, మనిషా, స్వాతి, నీరజ, ఖాజా, వెంకట్, పవన్, జయప్రకాష్, సురేష్, చంద్రబాబు, వెంకట్, కోటేశ్వర్‌రావు, దేవరకొండ, చెరుకుపల్లి, చింతపల్లి, మల్లేపల్లి, నాంపల్లి, గుడిపల్లి, శాఖల కామ్రేడ్స్ పాల్గొన్నారు.

## జానా, ఉత్తమ్‌ల జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్‌ల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్ నాయక్‌లు కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేసి మాట్లాడారు. జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ అజ్మీర రమేష్ వాహనదారులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని పెండ్లిపాకుల ఎక్స్‌రోడ్డు వద్ద సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడిపి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని వాహనదారులకు సూచించారు.

## ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన బాల్యమిత్రుడు గుర్రం భిక్షపతి ఇటీవల గుండెపోటుతో మరణించారు. తన కుటుంబానికి అండగా మేమున్నామంటూ జడ్పీహెచ్ఎస్ చందుపట్లలో పదవ తరగతి వరకు విద్యను అభ్యసించిన చందుపట్ల, బండ సోమవారం, వీరవెల్లి, గౌస్ నగర్, చీమల కొండూరు గ్రామాలకు చెందిన బాల్య మిత్రులు తన కుటుంబాన్ని పరామర్శించారు. కుమార్తెల పేరు మీద సుకన్య సమృద్ధి యోజన అకౌంట్లో రూ.56 వేలు డిపాజిట్ చేశారు. నరసింహ, బాలేశ్వర్, గౌరారెడ్డి, దానయ్య, ఎల్లేశం పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో డిఎస్‌పి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లిః** నల్లగొండ డివిజన్ డిఎస్పి శివరాం రెడ్డి జన్మదినం సందర్భంగా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణి చేశారు. శుక్రవారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని అనాథ వృద్ధాశ్రమంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వృద్ధులతో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధాశ్రమంలో పండ్లు ,మిఠాయిలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో చిరుమర్తి ఉపేందర్, బోడ సత్యనారాయణ , మంద మనోజ్ కుమార్, కృష్ణ పాల్గొన్నారు.

## బాలికా సాధికారత శిక్షణా కార్యక్రమం




**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బాలికలందరికీ బాలికా సాధికారత పైన శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్, ఐసిడిఎస్ మరియు హెల్త్ డిపార్ట్‌మెంట్, ఎపిడిఓ మునయ్య పాల్గొని కిశోర బాలికా విద్య బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు,పోషణ విద్య ఆడపిల్లలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు కిశోరప్రాయంలో జరిగే మార్పుల గురించి అవగాహన కల్పించారు. అలాగే దత్తత తీసుకునే విధానము, ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ గారు,ఐసిడిఎస్ సూపర్వైజర్లు యశోద, శ్రీలత, మోడల్ స్కూల్ ఉపాధ్యాయురాలు జి. సబిత,రాము, ఏఎన్ఎం అరుణ, అంగన్వాడీ టీచర్లు, ఆశ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్లో అడ్మిషన్లు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** 2025/26 సరానికి గాను ఓపెన్ స్కూల్లో టెన్త్ , ఇంటర్మీడియట్ కు ప్రవేశాలు ప్రారంభమైనట్లు మర్రిగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ ప్రవేశాలకు అపరాధ రుసుము లేకుండా జూలై 11 వరకు మరియు అపరాధ రుసుముతో ఆగస్టు 11 వరకు అప్లై చేసుకోవచ్చని తెలియజేశారు. బడి మానివేసిన ఇతర పనులు చేసుకుంటున్న 14 సంవత్సరాలు దాటిన వారు అర్హులు, మరిన్ని వివరాల కోసం పాఠశాలలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ కృష్ణయ్యను కలవాలని చెప్పారు.

## హాలియా పెద్ద మసీద్ నూతన కమిటీ నియామకం

**ప్రజాపక్షం/ హాలియా:** నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీలో సాగర్ రోడ్డులో గల పెద్ద మసీదు మసీద్ ఏ మునవ్వరా నూతన కమిటీ అధ్యక్షులుగా షేక్ అజీమొద్దీన్‌ను ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. శుక్రవారం ఆలీలో జరిగిన ముస్లిం మత పెద్దల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు.కమిటీ ఉపాధ్యక్షులుగా ఎండి.అబ్రార్ మొహినుద్దీన్, ఎండి.అసిఫ్ ఖాన్,షేక్ గౌస్ బాబా,సెక్రటరీ గా డాక్టర్ ఎండి.జాహేద్, జాయింట్ సెక్రటరీ గా షేక్.గౌస్ (ఎలక్ట్రీషియాన్), క్యాషియర్ గా షేక్.మహిముద్ ను ఎన్నుకున్నారు.

# నిబంధనలు బేఖాతరు

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** మండలంలోని పలు ప్రైవేటు పాఠశాలలు నిబంధనలను గాలికి వదిలేస్తున్న పట్టించుకోని విద్యాధికారులు ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ లేకుండా పోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పడుతున్న వైనంతో బిక్కు బిక్కు మంటున్న పేద విద్యార్థుల తల్లి దండ్రులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆశిస్తూ పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తున్నారు. తల్లి దండ్రులు ఇదే అదునుగా కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలల్లో యూనిఫాంలు, పుస్తకాల అమ్మకాల నిషేధంపై ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా అమలు చేయడం లేదు. పలు పాఠశాలల్లో ప్రతి సంవత్సరం యూనిఫాంలు, టై, బెల్టులు, పుస్తకాలను సైతం అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇవి విద్యార్థుల తల్లిదండ్రులకు భారంగా మారుతున్నాయి. కేవలం ఒకటి రెండు పాఠశాలలు మాత్రమే రూల్స్ పాటిస్తున్నాయని. ప్రధాన రహదారుల పక్కనే కొనసాగుతున్న స్కూళ్లకు ప్రహరి లేకున్నా ట్రాఫిక్ నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇస్తున్నారన్న ఆరోపణలున్నాయి. జిల్లాలో చాలా పాఠశాలల్లో ఆట స్థలం లేదు. కొన్ని పాఠశాలల్లో ఆట స్థలం ఉన్నా పీఈటీలు లేరు. పలు పాఠశాలలు అనుమతుల సమయంలో బీఈడీ, పీజీ సర్టిఫికెట్లు ఉన్న వారిని చూపించి అర్హత లేని వారితో పాఠాలు చెప్పిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చాలా పాఠశాలలు నిబంధనలు పాటించనప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

# టిబి వస్తే భయాందోళన అవసరం లేదు




**ప్రజాపక్షం/ఉండవెల్లిః** టిబి వస్తే భయాందోళన చెందాల్సిన అవసరం లేదని ఉచితంగా మందులు ప్రభుత్వం అందిస్తుందని జోగులాంబ గద్వాల జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం అల్లంపూరు మున్సిపాలిటీ పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిబి వచ్చిన అనారోగ్య దగ్గు, ఆయాసం జ్వరము తలనొప్పి, బరువు తగ్గడం, ఆకలి మందగించడం తదితర లక్షణాలు ఉంటాయని వెంటనే టీబీ పరీక్షలు చేయించుకుని నిర్ధారైన అనంతరం ప్రభుత్వం అందించే మందులు క్రమం తప్పకుండా వాడితే పూర్తిగా తగ్గిపోతుందని వారు తెలిపారు. టిబి అంటువ్యాధి కాదని, ఒకరి నుంచి ఒకరికి సంభవించదని దూరంగా పెట్టాల్సిన అవసరం లేదని తెలిపారు. టిబి మధుమేహం , బిపి, హెచ్ఐవి మద్యపానం, ధూమపానం వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాదిక్ హెల్త్ విజిటర్ కిరణ్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్స్ చంద్రన్న, గురు బసవయ్య, హెచ్‌పివీణ, ఏఎన్ఎం కృష్ణవేణి, కవిత, ఆశా కార్యకర్తలు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన కీర్తీశేషులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బత్తిని బిక్షపతి గౌడ్ ఎంతో మంది పేద విద్యార్థులకు దిక్సూచి లా చిన్ననాటి నుండి పేదరికం ఎదుర్కొని విద్యాభివృద్ధిలో పేదరికం అనే చీకటిని తొలగించుకొని నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తూ నిరంతరం సుద్దాల విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయుడు బిక్షపతిగౌడ్ అని ఇటీవల ఆయన అనారోగ్యంతో మరణించడంతో వారి సేవా కార్యక్రమాలను పేద ప్రజల విద్యాభివృద్ధి కోసం తన వంతుగా బిక్షపతిగౌడ్ కుమారుడు డా. బత్తిని గంగాధర్‌గౌడ్ దంపతులు ముందుకు వచ్చి స్థానిక పాఠశాలకు మైక్ సెట్, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బోధన సామాగ్రిలను అందించారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తించి పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

## సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయం

### ఎమ్మెల్యే వేముల వీరేశం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లిః** నిరుపేదల సొంతింటి కలను కలగా మిగిలిపోకుండా నిజం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయర్నిషలు కృషి చేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండలంలోని జువ్విగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన భూమి చేసి కొబ్బరికాయ కొట్టారు. మంజూరైన 42 ఇందిరమ్మ ఇండ్లను త్వరలోనే నిర్మాణం చేపట్టి పేదలకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య , నాయకులు బండా సాగర్‌రెడ్డి, వడ్డె భూపాల్‌రెడ్డి , భరత్‌గౌడ్, స్థానిక ప్రత్యేకఅధికారి చరిత, తహాశీల్దార్ వెంకటేశ్వరరావు , ఎంపిడివో ఉమేష్‌కుమార్,ఎంపివో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌పి భూముల సర్వే

**ప్రజాపక్షం/హాలియా:** అనుముల మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఎన్ఎస్పి భూములను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలతో శుక్రవారం సర్వే చేపట్టారు. సుదీర్ఘకాలంగా ఈ భూములపై కొనసాగుతున్న సర్వే ఉత్కంఠకు శుక్రవారం తెరపడింది. ఇబ్రహీంపేట గ్రామంలో ఉన్న ఎన్ఎస్పి భూములపై గత కొంతకాలంగా సాగుతున్న చర్చకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సర్వే చేపించి ఉత్కంఠకు తెరదించింది. ఇబ్రహీంపేట గ్రామంలో గల 15, 16,68 ,72 సర్వే నెంబర్లలో ఉన్న 30.17 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేశారు. మొత్తం 12 మంది సర్వేయర్లు ఈ సర్వేలో పాల్గొన్నారు. ప్రభుత్వ భూములను సర్వే చేసే సమయంలో ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకుండా ఉండేందుకు హాలియా సీఐ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ సర్వేలో హాలియా ఇన్చార్జి తాసిల్దార్ రఘు, ఆర్ ఐ నవీన్ కుమార్ పాల్గొన్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రానికి చెందిన పరకాల రమేశ్, మాద నర్సయ్య, ఎండీ జానీమియా, కోరే శివలింగంకు సీఎం సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆలేరులోని వైఎస్ఎన్ గార్డెన్సులో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు కందడి అనంతరెడ్డి, కట్టేకొల హన్మంత్ గౌడ్, మర్యాల వెంకటేశ్వర్లు, తండ శ్రీశైలం, భాషబోయిన పాపయ్య, ఎద్దు వెంకన్న, దొంతరబోయిన భాస్కర్, రంగ పరుశరాములు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రక్తదానంలో స్వచ్ఛందంగా యువత

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** రక్త కొరత లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన్స్ భార్గవ్ వా్ట్రస్ట్ చైర్మన్ బోదుల మురళి తెలిపారు. చౌటుప్పల్ మండల కేంద్రం లోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆయాన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన మహా రక్త దాన శిబిరం 8కు యువకులు అత్యధిక సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మీరు చేసే రక్త దానం తో ఎంతో మందికి ఆపద సమయంలో ఉపయోగపడుతుందని ఇలాంటి రక్త దాన కార్యమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరిచడమే లక్ష్యంగా ఆయన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ పని చేస్తుందని తెలిపారు.

## బాధ్యతల స్వీకరణ

**హాలియా/ప్రజాపక్షం:** హాలియా సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా దేవి రెడ్డి సతీష్ రెడ్డి, హాలియా ఎస్ఐగా సాయి ప్రశాంత్ లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హాలియా సీఐగా సతీష్ రెడ్డి పదోన్నతి పై ఇదే సర్కిల్ ప్రాంతానికి సీఐగా బాధ్యతలు స్వీకరించారు. హాలియా ఎస్ఐగా సాయి ప్రశాంత్ తిప్పర్తి నుంచి బదిలీపై వచ్చారు. హాలియా సీఐ, ఎస్సైలుగా వీరిద్దరూ శుక్రవారం చార్జి తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు గస్తీ నిర్వహిస్తామని చెప్పారు. నియోజకవర్గంపై తనకు ఎంతో కొంత అవగాహన ఉందని అందువలన ఎటువంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా చూస్తానని చెప్పారు. ఎస్సై సాయి ప్రశాంత్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఎటువంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గ్రంథాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో నిర్మిస్తున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయ నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడుతూ గ్రంథాలయ పనులకు శంకుస్థాపన చేసి ఆరు నెలలు గడుస్తున్నా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తో పనులు ముందుకు సాగడం లేదని, నిర్మాణానికి నాసిరకం మెటిరియల్‌ను వాడుతున్నారని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ అంజయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పోరుకు సమాయత్తం

### నోటిఫికేషన్ కోసం ఆశావాహులు ఎదురుచూపులు




**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధిః** ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ సన్నద్ధమవుతోంది. ఈ ఏడాది జనవరి 2న ప్రకటించిన ఓటర్ల తుది జాబితా ప్రకారం పంచాయితీలు, వార్డుల వారిగా ఓటర్ల జాబితాను యంత్రాంగం సిద్ధం చేసింది. పంచాయితీలు, వార్డులు , ఎంపీటీసీ , జడ్పిటిసి స్థానాల వారీగా పోలింగు కేంద్రాల మ్యాపింగ్ చేసే రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించింది.

**ఎంపీటీసీ, జడ్పీటీసీ....**

జోగులాంబ గద్వాల జిల్లాలో 255 గ్రామాలు ఉండగా 2390 వార్డులు ఉన్నాయి. 243 ఎంపీటీసీ, 13 జడ్పిటిసి స్థానాలున్నాయి.

**రిజర్వేషన్‌లపై ఉత్కంఠ**

స్థానిక సంస్థల స్థానాల రిజర్వేషన్‌లపై ఉత్కంఠ నెలకొంది. ఈ అంశం పై వచ్చే ఆదేశాలకు అనుగుణంగా కోర్టు నుంచి ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావించడంతో రిజర్వేషన్ల చేపట్టే ప్రక్రియ ఆలస్యమవుతోంది. కానీ అధికార, ప్రతిపక్ష పార్టీల నంచి ఆశావాహులు ఇప్పటికే ప్రజలతో మమేకమవుతున్నారు. రిజర్వేషన్లు తమకు పోటీ చేసేందుకు అనుకూలంగా రకుంటే తమ సతీమణులు, తల్లులను పోటీలో పెట్టే ఆలోచన చేస్తున్నారు. ఎన్నికలకు ఉంచేందుకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించడంతో స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి మొదలైంది. కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.

**సర్వం సిద్ధం జిల్లా అదనపు కలెక్టర్ నరసింగ రావు**

ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఎప్పుడు ఇచ్చినా విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం సిద్ధమైంది ఓటర్ల జాబితా తయారీ పోలింగ్ కేంద్రాల గుర్తింపు తోపాటు బ్యాలెట్ పేపర్ల ముద్రణ చేపట్టారు. బ్యాలెట బాక్సుల మరమ్మతులు చేసి స్ట్రాంగ్ రూంలో భద్రపర్చారు. ఆర్వో, ఏఆర్వో, పీవో, ఏపీవోలను నియమించి శిక్షణ ఇచ్చారు. ఎన్నికల ప్రకటన వెలువడగానే సిబ్బందిని ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వడం మాత్రమే మిగిలి ఉంది. ఎన్నికల నిర్వహణకు కావాల్సిన ఏర్పాటు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ నరసింగ రావు తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశానుసారం ఎన్నికల ఏర్పాట్లకు సిద్ధం చేస్తామన్నారు.

## సిఆర్‌టీల బదిలీలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన సంక్షేమ శాఖలో సిఆర్‌టీలుగా ఐదేళ్లకు పై బడి పనిచేస్తున్న వారిని కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేసినట్లు డిడి మణెమ్మ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశమందిరంలో బదిలీలతో పాటు బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి లాటరీ ద్వారా విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 64మంది సిఆర్‌టీ టీచర్లను అన్ని సబ్జెక్టుల వారీగా కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ చేశామన్నారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ యూనియన్ సభ్యుల సమక్ష్యంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సీనియార్టీ ప్రకారం వారు కోరుతున్న చోటకు బదిలీ చేయడం జరిగిందన్నారు. అనంతరం 03,05,08 తరగతులకు సంబంధించి బెస్ట్ అవైలబల్ పాఠశాలల్లో ప్రవేశానికి జిల్లాలోని గిరిజన బాలబాలికలు 199 మంది దరఖాస్తులు చేసుకోగా లాటరీ పద్ధతి ద్వారా సీట్లు కేటాయించినట్లు చెప్పారు. డ్రాలో సీటు తెచ్చుకున్న చేరకపోతే వెయిటింగ్ లిస్టులో ఉన్న వారికి అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఏటిడిఏఓ జహీరుద్దీ , ఓఏ నారాయణరెడ్డి, ఏసిఎంఓ రాములు, హెడ్‌డబ్ల్యూఓ హనుమంతరావు, డిడి కార్యాలయం సిబ్బంది రాంబాబు, నర్సింహారావు, శ్రీనివాసరావు, ధనుష్, విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆచార వ్యవహారాలు కాపాడేందుకు మ్యూజియం

**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజనుల ఆచార వ్యవహారాలు కాపాడేందుకు ఏర్పాటు చేసిన గిరిజన మ్యూడియం ఎంతగానో ఆకట్టుకుంటోందని, పొరుగు ప్రాంతం నుండి కూడా విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి మ్యూజియంలోని కళాఖండాలను తలకించి గిరిజన వంటకాలను ఆస్వాదిస్తున్నారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం ప్రక్క జిల్లా నుండి సందర్శకులు కుటుంబ సభ్యులతో కలిసి పిల్లల పుట్టిన రోజు వేడుకలు విహార యాత్రలో భాగంగా మ్యూజియాన్ని సందర్శిస్తున్నట్లు ఇంచార్జ్ వీరస్వామి, మాధవి ద్వారా పిఓ తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ప్యాకేజీ ద్వారా కనీసం చార్జీలతో మ్యూజియం సందర్శనకు అనుమతి ఇచ్చినందుకు జిల్లాలోని చుంచుపల్లి మండలం బాబూక్యాంప్‌లోని జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు 150 మంది పర్ణశాల రామాలయాన్ని దర్శించుకున్న అనంతరం ట్రైబల్ మ్యూజియంలోని కళాఖండాలను తిలకించి పులకించి పోయారని అన్నారు. ప్రతీ రోజు మ్యూజియం ప్రాంగణంలో పుట్టిన రోజు వేడుకలు జరుగుతున్నాయని, అంతా మ్యూజీయంలో సెల్ఫీలు దిగుతూ ఆనందంగా గడుపుతున్నారని చెప్పారు. ప్రాంగణంలో ముందు చిన్న పిల్లల కోసం ఏర్పాటు చేసిన వివిధ రకాలక్రీడలను పిల్లలు సంతోషంగా కేరింతలు కొడుతూ ఆడుకుంటున్నారన్నారు. బోటింగ్ చేస్తున్న పిల్లల ఆనందానికి అవదుల్లేవన్నారు. ఈ కార్యక్రమంలో మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, మాధవి, మణికుమారి, పాఠశాల హెచ్‌ఎం నీరజ, ఉపాధ్యాయ బృంధం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**-ఇందిరమ్మ ఇంళ్ల పట్టాల పంపిణీ చేసిన ఎంఎల్‌ఏ పాయం**

**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు పంచాయితీలో మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సోంపల్లి గ్రామ పంచాయితీని పైలెట్ గ్రామ పంచాయితీగా ఎన్నుకోవడంతో కేవలం సోంపల్లి పంచాయితీలో సుమారు 108 ఇల్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ప్రతి ఇల్లు కూడా నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, సుమారు 45 మంది బేస్మెంట్ లెవెల్ నిర్మాణం చేపట్టడం పూర్తి కావడంతో ప్రభుత్వం నుండి 1లక్షల రూపాయలు వెంటనే లబ్దిదారుల అకౌంట్‌లో పడ్డాయని తెలిపారు. సోంపల్లి గ్రామ పంచాయితీ పైలెట్ ప్రాజెక్ట్‌గా కావడంతో మండల అభివృద్ధి అధికారి జములారెడ్డి, పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లను అభినందించారు. నిర్మాణ పనులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా మిగిలిన 17 గ్రామ పంచాయితీలకు గాను 421 మందికి శుక్రవారం పట్టాలు పంపిణీ చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. మండల వ్యాప్తంగా మొదటి విడతగా సుమారు 529 ఇల్లు బూర్గంపాడు మండలానికి అందడంతో పొందిన ప్రతి లబ్దిదారుడు వెంటనే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు నాలుగు దఫాలుగా లబ్దిదారుడి ఎకౌంట్‌లో నేరుగా వేయటం, ఎలాంటి లంచాలు లేకుండా నిర్మాణం వేగవంతం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబంలో సుమారు ఐదు నుండి 6 సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. నియోజకవర్గంలో 3500 ఇల్లు మొదటి విడతగా వచ్చాయని మరికొన్ని ఇందిరమ్మ ఇల్లు కావాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి చెప్పటంతో సానుకూలంగా స్పందించిన ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని, పొంగులేటితో నియోజకవర్గానికి మరో 1000 ఇందిరమ్మ ఇల్లు రానున్నట్లు తెలిపారు. అనంతరం లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లు పట్టాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శిరీష, మండల అభివృద్ధి అధికారి జములారెడ్డి, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

**-ఎమ్మెల్యేకు నిరసన సెగ....**



తాళ్లగొమ్మూరు పంచాయితీలో మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఎంఎల్‌ఏ తిరుగు ప్రయాణంలో కొందరు గ్రామస్తులు మంచినీళ్లు ఇవ్వండి...అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదని ఎంఎల్‌ఏ దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో పలువురు ఎంఎల్‌ఏ కారు ముందు నిరసన తెలిపారు. ఇక్కడ వరకు బాగానే ఉన్నప్పటికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నిరసన సమాచారం అందుకుని సంఘటనా స్థలానికి చేరుకున్న మీడియా ప్రతినిధులపై ఎంఎల్‌ఏ అనుచరులుగా చెప్పుకునే నాయకులు దౌర్జన్యాంగా, వీడియోలు చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధుల సెల్ ఫోన్‌లను లాక్కొవడం కాస్తా తీవ్ర చర్చినీయాంశంగా మారింది. ఇలా ఎంఎల్‌ఏ అనుచరులుగా చెప్పుకునే వారు ఎంఎల్‌ఏకు తంటాలు తెచ్చే విధంగా ప్రవర్తించడంతో పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులే అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా మీడియా ప్రతినిధులు ఎంఎల్‌ఏ దృష్టికి ఈ విషయానికి తీసుకువచ్చారు. స్పందించిన ఎంఎల్‌ఏ ఇంకాపై ఇటువంటి సంఘటనలు జరగకుండా చూస్తానని తెలిపారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ బూట్ క్యాంపు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వము కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థల నందు 14 నుండి 20 వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో యోగ బూట్ క్యాంపలను నిర్వహిస్తున్నారు. ఈ యోగ బూట్ క్యాంపలలో భాగంగా యోగ బూట్ క్యాంప్ నిర్వహణ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సిబ్బందితో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ యోగ క్యాంప్ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశం ఉద్యోగుల ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా రూపొందించబడ్డ ఈ శిక్షణా శిబిరాలు శారీరమానసిక ప్రశాంతతకు, ధృఢతమును పెంపొందించడాన్ని తోడ్పడుతుందని, సంస్థ ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందిస్తూ, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని కల్పించడమే సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఉద్యోగులందరూ యోగ ప్రాముఖ్యత తెలుసుకొని వారి యొక్క రోజువారి కార్యక్రమాలలో కొంత సమయమును యోగాకు కేటాయించి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఉద్యోగులకు తెలియజేశారు. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాక, మానసిక స్థిరత్వాన్ని కలిగించే సాధనం, ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంపొందించి, పని తీరును మెరుగుపరుస్తుంది అని అన్నారు. మరి ముఖ్యంగా 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో నిర్వహించాలని ఈ కార్యక్రమం కి ఉద్యోగులందరూ తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం నందు యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున జిఎం కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమానికి హాజరై అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎం ఆఫీస్ పిట్ సెక్రటరీలు ఏఐటియుసి యూనియన్ కే.సౌజన్య, ఐఎన్టియుసి యూనియన్ సిహెచ్.సాగర్, పాటు ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, పద్మావతి ఖని ఏజెంట్ బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం పర్సనల్ గామలపాటి వెంకట మోహన్ రావు, డీజిఎం ఐఈడి ఎన్.యోహాను, వివిధ విభాగాల అధిపతులు టి.సత్యనారాయణ, బి.మాధవ్, డివైపిఎం హరీష్ గోవర్ధన్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, ఎండి.మతీన్ హుస్సేన్, అధికారులు రాధా నాగభూషణం, వి.మణి, ఉమామహేశ్వరి ఇతర ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# సిపిఐ బలోపేతానికి ప్రతీ కార్యకర్తా కృషి చేయాలి




**-సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** సిపిఐ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా అన్నారు. శుక్రవారం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలోని ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు జడ శ్రీను, పలగాని రామకృష్ణ అధ్యక్షతన రెండు మండలాల స్థాయి సిపిఐ పార్టీ మండల మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాలకు చెందిన సిపిఐ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈ ప్రాంత పోడు సాగు దారు రైతులకు అండగా ఉండి కేసులు నిర్బాంధాలను ఎదిరించి ఈ ప్రాంత రైతులకు న్యాయం జరిగేలా చూశామన్నారు. అలాగే జలగం వెంగళరావు ప్రాజెక్టు పూర్తిగా గిరిజన ప్రాంత రైతులకు ఉపయోగకరమైన ప్రాజెక్టు అని అలాంటి ప్రాజెక్ట్ తెగి రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని సిపిఐ పార్టీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఇలా ఏ సమస్య ఉన్న మొట్టమొదటిగా ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. అనంతరం చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చంద్రుగొండ మండల కార్యదర్శిగా బొర్రా కేశవరావు మూడవ సారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. సహాయ కార్యదర్శిగా కుర్సం రాములు, గంగుల లక్ష్మి నారాయణ, మండల కమిటీ సభ్యులుగా 15 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శిగా ఉకే నారాయణ, సహాయ కార్యదర్శిగా పలగాని రామకృష్ణ తో పాటు మరో 15 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఎస్డి సలీం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు గార్లపాటి రామనాథం, నేరెళ్ళ రమేష్, చంద్ర నరేంద్రకుమార్, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వెంగళరావు ప్రాజెక్ట్‌కు ఈ దుస్థితి : పొంగులేటి

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే వెంగళరావు ప్రాజెక్ట్ దుస్థితి పట్టిందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ, నిర్మించిన సిసి రోడ్ల శిలాఫలకంను ఎంఎల్ఏ జారె ఆదినారాయణ, ఖమ్మం ఎంపి రామ సహాయం రాఘురాంరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. సీతాయిగూడెం గ్రామంలో రూ 3.20 కోట్లతో మంజూరైనా బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. వెంగళరావు ప్రాజెక్ట్ అలుగు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తునే, కొత్త పథకాలను పేదల కోసం ప్రవేశ పెట్టిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పీవో రాహుల్, ఎంపీడీవో అశోక్, తహసీల్దార్ సంధ్యరాణి, నాయకులు ప్రజాప్రతినిధులు అంకిరెడ్డి క్రిష్ణారెడ్డి, మాలోత్ భోజ్యానాయక్, నల్లమోతు రమణ, గుగులోత్ బాబు, సయ్యద్ షఫీ, ధరావత్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# అందరి సహకారంతో బ్యాంకు అభివృద్ధి

**డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** బ్యాంకు అధికారులు, ఉద్యోగులు, సంఘాల సహకారంతో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అభివృద్ధి పదంలో పయనిస్తుందని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. సహకార సంఘాల బలోపేతానికి కేంద్ర బ్యాంకు సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 127వ మహాజన సభ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన బ్యాంకు ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గత మహాజన సభ తీర్మానాలను ధృవీకరించారు. గతేడాది వార్షిక నివేదికను, 2025 మార్చి 31 వరకు అయిన ఖర్చులను, 2024 25 సంవత్సరంలో వచ్చిన లాభాల్లో కేటాయింపులు చేయుట, ఉమ్మడి ఖమ్మంజిల్లా పరిధిలో అందిస్తున్న సేవలకు అనుగుణంగా బ్యాంకు బైలాను సవరించిన విషయాలను మహాజన సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మహాజన సభ చరిత్రలో ఎన్నడులేనివిధంగా 2024 25 సంవత్సరంలో వచ్చిన లాభాల్లో సంఘాలు బ్యాంకు నందు పెట్టిన షేర్ క్యాపిటల్‌పై ఆరు శాతం వడ్డీ చెల్లించుటకు సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు, సంఘాల సహకారంతో కేంద్ర సహకార బ్యాంకు అభివృద్ధి పదంలో పయనిస్తుందన్నారు. గతేడాది వచ్చిన లాభాల నుంచి సంఘాలు పెట్టిన షేర్ క్యాపిటల్‌పై ఆరు శాతం వడ్డీ ఇచ్చుటకు తీర్మానించడం జరిగిందన్నారు. అదేవిధంగా కేంద్ర బ్యాంకులో పనిచేస్తున్న మేనేజర్లు, అసిస్టెంట్ మేనేజర్లు, ఇతర సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ అందిస్తున్న సేవలకు గాను ప్రోత్సహకాలు ఇవ్వాలని తీర్మానించడం జరిగిందన్నారు. దూరాన్ని బట్టి వారి బేసిక్ వేతనంలో కొంత శాతాన్ని ప్రోత్సహకంగా అందించనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా బ్యాంకుకు ఇదే సహకరాన్ని అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిఈవో ఎన్. వెంకట ఆదిత్య, డిసివో గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, మార్క్‌ఫెడ్ అధికారులు, పాలక వర్గ సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, సహకారేతర అనుబంధ సంఘ అధ్యక్షులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి సిపిఐ మండల కార్యదర్శిగా బొర్రా



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** చిన్ననాటి నుండి సిపిఐ భావాల గల బొర్రా కేశవరావు మూడవ సారి మండల కార్యదర్శిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. శుక్రవారం దామరచర్ల గ్రామంలో గల ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి మండలాల మహాసభలను నిర్వహించారు. ఈసందర్భంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. దీనిలో భాగంగా మండల కార్యదర్శి బొర్రా కేశవరావు, సహాయ కార్యదర్శిగా కురసం రాములు, గంగులు లక్ష్మి నారాయణ, సభ్యులుగా 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. అదే విధంగా అన్నపురెడ్డిపల్లి మండల కార్యదర్శిగా ఓకే నారాయణ, సహాయ కార్యదర్శిగా పలగాని రామకృష్ణతో పాటు 15 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తామని, అదే విధంగా పార్టీ కార్యకర్తలు తమకు సహకరించాలని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడేదే సిపిఐ అని అన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌డి సలీం, రాష్ట్ర సమితి సభ్యులు నారాటి ప్రసాద్, ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు నేరెళ్ల రమేష్, చంద్ర, నరేంద్ర కుమార్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల మధ్య ఘర్షణలను సృష్టిస్తున్న సివిల్ అధికారులు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సింగరేణి కొత్తగూడెం కార్పొరేటు ఇల్లందు బంగ్లోస్ వద్ద జరుగుతున్న ఆందోళన,నిరసనలకు సింగరేణి సివిల్ అధికారులే బాధ్యులని, అత్యంత బాధ్యతారాహిత్యంగా తప్పుడు పద్ధతిలో టెండర్లను పిలవడం వల్ల రైటర్ బస్తి,బంగ్లోస్ కాంట్రాక్ట్ కార్మికులు మధ్య ఘర్షణలను సృష్టించడానికి సివిల్ ఆధికారులు ప్రయత్నించడం సరికాదని, తక్షణమే తమ వైఖరిని మార్చుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య ఉపాధ్యక్షులు,కే డబ్ల్యూ కిష్టాఫర్ లు హెచ్చరించారు. శుక్రవారం బంగ్లో స్ వద్ద సివిల్ కాంట్రాక్ట్ కార్మికులు వేరే ప్రాంతాల నుంచి వస్తున్న పోటీ కార్మికులను అడ్డుకొని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటియుసి నాయకులు మాట్లాడుతూ, తమ యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులకు రిప్రజెంటేషన్ చేసినప్పటికీ పట్టించుకోకుండా తప్పుడు పద్ధతిలో వాహనాలలో పోటీ కాంట్రాక్ట్ కార్మికులను దొంగతనంగా తీసుకురావడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా తప్పుడు పద్ధతిలో పిలిచిన టెండర్లను సరిచేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఇల్లందు బంగ్లో స్ వద్ద జరిగే కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళన పోరాటాలకు సివిల్ ఆధికారులే పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి రంజిత్, కృష్ణమూర్తి, రాజు, శంకర్, నాగమ్మ, సురేష్,ఆదిలక్ష్మి,సుశీల,విజయ్ సుజాత,మాధవి,కళ్యాణ్, లక్పతి, రాజేష్ పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు నూతి సత్యనారాయణ




**-నూతి సన్మాన సభకు**
**భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు**
**-కాంగ్రెస్ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా : నూతి**

**ప్రజాపక్షం/వైరా:** నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకుడు నీతి నిజాయితీ మారుపేరు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి ముందుకు సాగిన నాయకుడు నూతి సత్యనారాయణ అని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం వైరాలో ఎన్‌వివిఎస్ గార్డెన్‌లో నూతి సత్యనారాయణకు గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నూతి సత్యనారాయణ ఇటీవల నియమితులయ్యారు. ఈ సందర్భంగా వైరాలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో భారీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భగా నాయుడు సత్యనారాయణను ప్రతి ఒక్కరూ ఘనంగా శాలువాల కప్పి సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబం నుంచి వచ్చిన నూతి సత్యనారాయణ పార్టీకి ఎనలేని కృషి చేశారని ఆయన కష్టాన్ని పనితీరును గర్తించిన కాంగ్రెస్ పార్టీ ఆయనకి తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఇవ్వడం జరిగిందన్నారు. డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నూతి సత్యనారాయణ పార్టీలో కోసం పనిచేశారని భవిష్యత్తులో పార్టీని మరింత ముందుకు నడిపిస్తారని రానున్న రోజుల్లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటారని కాంగ్రెస్ పార్టీని ఒక రోల్ మోడల్‌గా నిలబడతారని అన్నారు. హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాట్లాడారు. సత్యనారాయణకు ప్రధాన కార్యదర్శిగా పదవి రావడం పార్టీ మరింత బలపడుతుందని ఆయన తెలిపారు. నూతి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నా మీద నమ్మకంతో భట్టివిక్రమార్క సారథ్యంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఇచ్చినందుకు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అన్నారు. తొలుత అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నుండి ఎన్‌వివిఎస్ గార్డెన్ వరకు భారీ ర్యాలీని కాంగ్రెస్ సీన్లు నిర్వహించి నూతి సత్యనారాయణకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మున్సిపాల్ కారొపరేషన్ డవలప్‌మెంట్ చైర్మన్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, దాసరి దానియేలు, మహమ్మద్ జాహిద్, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, దొడ్డా పుల్లయ్య, బోళ్ళ గంగారావు, నంబూరి కనకదుర్గ, వీరంశెట్టి సీతారాములు, బత్తుల గీత, దార్న రాజశేఖర్, వేముల రత్నాకర్, కోసూరు శ్రీను, మరికంటి డేడికుమారి, మొక్కా శేఖర్‌గౌడ్, పుచ్చకాయల వీరభద్రం, మరికంటి శివ తదితరులు పాల్గొన్నారు.





# నేటి కాంగ్రెస్ బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు

**-హాజరు కానున్న మంత్రి పొంగులేటి**



**ప్రజాపక్షం/ఇల్లెందు:** స్థానిక సింగరేణి పాఠశాల గ్రౌండ్‌లో నేడు నిర్వహించతలపెట్టిన భారీమహాసభ ఏర్పాట్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పరిశీలించారు. ముఖ్య అతిథిగా హాజరవుతున్న మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభ నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సభలో పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ, నియోజకవర్గ నాయకులు మడుగుసాంబమూర్తి, బోళ్ల సూర్యం, డి.శివకుమార్, చిల్లా శ్రీనివాస్, చెన్నూరి కృష్ణ, ఎర్రసంగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.